APTEL/26/A4232

# కందేరి వాయువేగ దినపత్రిక

ప్రజల చేతిలో ఆయుధం

విలేకరులు కావలెను
వాయువేగ దినపత్రిక
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని
అన్ని మండలాలకు విలేకరులు కావలెను
అర్హత:
• తెలుగు భాష పై పట్టు
కావలసిన వారు:
▶ వార్తా రచనపై ఆసక్తి ఉండాలి
▶ స్థానిక ప్రాంతాలపై అవగాహన ఉండాలి
▶ నిబంధనతో, బాధ్యతతో పని చేయగలగాలి
ఆంధ్రప్రదేశ్ లోని అన్ని మండలాలకు
సంప్రదించండి 98660 98622
వాయువేగ దినపత్రిక – ప్రజల గళాన్ని ప్రజలకు చేరవేసే వేదిక

ప్రచురణ: తిరుపతి | సంపాదకుడు: కందేరి కార్తీక్ | సంపుటి : 01 | సంచిక : 162 | గురువారం, అక్టోబర్15 2026 | పేజీలు :04 | వెల: రూ. 2.00



## అంతర్జాతీయ ఆర్థిక సమావేశాలకు నిర్మలా సీతారామన్

- థాయ్‌లాండ్ పర్యటనకు కేంద్ర ఆర్థిక మంత్రి
- అక్టోబర్ 14 నుంచి 18 వరకు బ్యాంకాక్‌లో పర్యటన
- ద్రవ్య నిధి, ప్రపంచ బ్యాంకు వార్షిక సమావేశాలకు హాజరు
- జీ20, జీ7 ఆర్థిక మంత్రుల సమావేశాల్లో పాల్గొననున్న మంత్రి

**న్యూఢిల్లీ, అక్టోబర్ 14 (వాయువేగ న్యూస్):**

కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అక్టోబర్ 14 నుంచి 18వ తేదీ వరకు థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో అధికారిక పర్యటన చేపట్టనున్నారు. అంతర్జాతీయ ఆర్థిక సహకారం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో చోటుచేసుకుంటున్న పరిణామాలు, వివిధ దేశాల మధ్య ఆర్థిక సంబంధాల బలోపేతం వంటి అంశాలపై జరిగే కీలక సమావేశాల్లో ఆమె పాల్గొననున్నారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి, ప్రపంచ బ్యాంకు వార్షిక సమావేశాలకు హాజరుకావడంతోపాటు పలు బహుపాక్షిక చర్చల్లో భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. ప్రపంచ ఆర్థిక పరిస్థితులు మారుతున్న నేపథ్యంలో భారత ఆర్థిక వ్యవస్థ పురోగతి, దేశంలో చేపడుతున్న సంస్కరణలు, పెట్టుబడులకు ఉన్న అవకాశాలను అంతర్జాతీయ వేదికలపై వివరించేందుకు ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

# ఏపీలో స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదల




ANDHRA PRADESH STATE ELECTION COMMISSION

**రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్**

| | పట్టణ స్థానిక సంస్థలు (100 ULBs) (13 నగరపాలక సంస్థలు, 77 మున్సిపాలిటీలు, 10 నగర పంచాయతీలు) | ఎంపీటీసీ / జెడ్పీటీసీ | గ్రామ పంచాయతీలు (3 దశల్లో) దశ - 1 | దశ - 2 | దశ - 3 |
|---|---|---|---|---|---|
| నోటిఫికేషన్ | 14.10.2026 | 19.10.2026 | 13.11.2026 | 16.11.2026 | 19.11.2026 |
| ఎన్నికల నోటీసు | 16.10.2026 | 21.10.2026 | 15.11.2026 | 18.11.2026 | 21.11.2026 |
| నామనేషన్ల చివరి తేదీ | 18.10.2026 | 23.10.2026 | 17.11.2026 | 20.11.2026 | 23.11.2026 |
| నామనేషన్ల పరిశీలన | 19.10.2026 | 24.10.2026 | 18.11.2026 | 21.11.2026 | 24.11.2026 |
| అప్పీలకు స్వీకరణ | - | 25.10.2026 | 19.11.2026 | 23.11.2026 | 25.11.2026 |
| అప్పీల పరిశీలన | - | 26.10.2026 | 20.11.2026 | 23.11.2026 | 26.11.2026 |
| నామనేషన్ల ఉపసంహరణ | 21.10.2026 | 27.10.2026 | 21.11.2026 | 24.11.2026 | 27.11.2026 |
| తుది అభ్యర్థుల జాబితా | 21.10.2026 | 27.10.2026 | 21.11.2026 | 24.11.2026 | 27.11.2026 |
| పోలింగ్ | 28.10.2026 | 03.11.2026 | 26.11.2026 | 29.11.2026 | 02.12.2026 |
| రిపోలింగ్ (అవసరమైతే) | 29.10.2026 | 04.11.2026 | 27.11.2026 | 30.11.2026 | 03.12.2026 |
| ఓట్ల లెక్కింపు & ఫలితాలు | 30.10.2026 | 05.11.2026 | 26.11.2026 | 29.11.2026 | 02.12.2026 |

**అమరావతి, అక్టోబర్ 14 (వాయువేగ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగింది. రాష్ట్రవ్యాప్తంగా పట్టణ స్థానిక సంస్థలు, మండల పరిషత్, జిల్లా పరిషత్, గ్రామ పంచాయతీల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం తొలి విడతలో 100 పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. వీటిలో 13 నగరపాలక సంస్థలు, 77 మున్సిపాలిటీలు, 10 నగర పంచాయతీలు ఉన్నాయి. ఈ ఎన్నికలకు అక్టోబర్ 14న నోటిఫికేషన్ జారీ కాగా, అక్టోబర్ 16న రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నోటీసులు జారీ చేస్తారు. అక్టోబర్ 18 వరకు నామినేషన్లు స్వీకరించి, అక్టోబర్ 19న పరిశీలన చేపడతారు. నామినేషన్ల ఉపసంహరణకు అక్టోబర్ 21 చివరి తేదీగా నిర్ణయించారు. అక్టోబర్ 28న పోలింగ్ నిర్వహించి, అక్టోబర్ 30న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటించనున్నారు.

మిగతా 2 లో

## ఎయిరిండియా విమానానికి హైజాక్ హెచ్చరిక

- జైపూర్‌కు మళ్లించిన అధికారులు
- ఉదయం 9.45 గంటలకు సురక్షితంగా ల్యాండింగ్
- భద్రతా సంస్థల ఆధ్వర్యంలో క్షుణ్ణంగా తనిఖీలు
- ప్రయాణికులు, సిబ్బంది అందరూ క్షేమం

**జైపూర్, అక్టోబర్ 14 (వాయువేగ న్యూస్):**




జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్ నుంచి దేశ రాజధాని ఢిల్లీకి వస్తున్న ఎయిరిండియా విమానంలో హైజాక్ హెచ్చరిక కలకలం రేపింది. విమానానికి హైజాక్ ముప్పు ఉందన్న సమాచారం అందడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా విమానాన్ని రాజస్థాన్ రాజధాని జైపూర్ అంతర్జాతీయ విమానాశ్రయానికి మళ్లించారు. ఏఐ-2030 విమానం బుధవారం ఉదయం జైపూర్‌లో అత్యవసరంగా దిగడంతో విమానాశ్రయంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. సాధారణంగా ఢిల్లీకి చేరుకోవాల్సిన విమానం మార్గం మార్చుకోవడంతో ప్రయాణికుల్లోనూ, విమానాశ్రయ సిబ్బందిలోనూ కొంత ఆందోళన నెలకొంది. అయితే విమానాన్ని సురక్షితంగా దించడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.ఢిల్లీకి సుమారు 280 కిలోమీటర్ల దూరంలో ఉన్న జైపూర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఉదయం 9.45 గంటలకు బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానం సురక్షితంగా ల్యాండ్ అయింది. విమానం దిగిన వెంటనే వివిధ భద్రతా సంస్థలకు చెందిన సిబ్బంది అప్రమత్తమై దాని చుట్టూ భద్రతా వలయాన్ని ఏర్పాటు చేశారు. విమానాశ్రయంలో అనుమానాస్పద పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు.

మిగతా 2లో

## ఆంధ్రప్రదేశ్‌లో 2,721 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ

- ఉపాధ్యాయ నియామక ప్రక్రియకు శ్రీకారం
- ప్రభుత్వ పాఠశాలల్లో బోధన బలోపేతమే లక్ష్యం
- నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు - హోంమంత్రి అనిత వెల్లడి

**అమరావతి, అక్టోబర్ 14 (వాయువేగ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీకి మరో ముందడుగు పడిందని రాష్ట్ర హోంమంత్రి అనిత వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 2,721 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఉపాధ్యాయ నియామక పరీక్ష--2026 ప్రక్రియను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో బోధనా ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన ఉపాధ్యాయులను నియమించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.



మిగతా 2లో

## కనకదుర్గమ్మను దర్శించుకున్న రాష్ట్రపతి

- ఇంద్రకీలాద్రిపై ద్రౌపదీ ముర్ము ప్రత్యేక పూజలు
- వేదాశీర్వచనం అందించిన అర్చకులు
- పట్టువస్త్రాలు, అమ్మవారి చిత్రపటం బహూకరణ
- రాష్ట్రపతి పర్యటనతో అరగంట పాటు దర్శనాల నిలిపివేత



**విజయవాడ, అక్టోబర్ 14(వాయువేగ న్యూస్):**

భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము బుధవారం విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. అమ్మవారి ఆలయ అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం అర్చకులు రాష్ట్రపతికి వేదాశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు పట్టువస్త్రాలు, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు. ఇంద్రకీలాద్రికి చేరుకున్న రాష్ట్రపతికి రాష్ట్ర హోంమంత్రి అనిత, ఎంపీ కేశినేని చిన్ని, ఆలయ చైర్మన్ రాధాకృష్ణ, కార్యనిర్వహణాధికారి శీనా నాయక్ తదితరులు స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు రాష్ట్రపతి అభివాదం చేస్తూ ముందుకు సాగారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో ఆలయ పరిసరాల్లో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

మిగతా 2లో